# AIIMS Bibinagar initiates booster COVID vaccination for 18 yrs and above population

## బీబీనగర్ ఎయిమ్స్‌లో కోవిడ్ వ్యాక్సినేషన్ సెంటర్ ఏర్పాటు

**బీబీనగర్, జులై 15 అక్షరదీక్ష**



తెలంగాణలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో ప్రజల కోసం ముందు జాగ్రత్తగా కోవిడ్ వ్యాక్సిన్ సెంటర్ ను ఎయిమ్స్ లో ఏర్పాటు చేసినట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ వికాస్ భాటియా పేర్కొన్నారు. బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో శుక్రవారం 18 నుండి అంతకంటే ఎక్కువ వయసు గల వ్యక్తుల కోసం ఎయిమ్స్ లో బీబీనగర్ ఎయిమ్స్, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వక భారత ప్రభుత్వం నుండి వాక్సినేషన్ సెంటర్ ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరూ కోవిడ్ వ్యాక్సిన్ ను ముందు జాగ్రత్త గా మోతాదులో తీసుకోవాలని కోరారు. సమాజంలో కోవిడ్ వ్యాక్సినేషన్ పై విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాలని ఎలాంటి ఖర్చు లేకుండా టీకాలు వేయడం జరుగుతుందని దీని సద్విని చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ నీరజ అగర్వాల్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ గోవిందరావు ఎన్ కె, నైజేషన్ ఇన్చార్జ్ డాక్టర్ దుర్గేష్, డాక్టర్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

**బీబీనగర్, న్యూస్‌టుడే**: కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 18 ఏళ్లకు పైబడిన వారికి ముందస్తు జాగ్రత్త(బూస్టర్) డోస్ పంపిణీని ఉచితంగా చేపట్టినట్లు బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా తెలిపారు. ఎయిమ్స్ వ్యాక్సినేషన్ సెంటర్‌లో బూస్టర్ డోస్ పంపిణీని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నీరజ్ అగర్వాల్, వ్యాక్సినేషన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ గోవింద్‌రావుతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. 75 రోజులపాటు వ్యాక్సినేషన్ డ్రైవ్ కొనసాగుతుందని, అర్హులు తప్పకుండా బూస్టర్ డోస్ వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇమ్యునైజేషన్ ఇన్‌ఛార్జి డాక్టర్ దుర్గేశ్ పాల్గొన్నారు.